ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం*

వివాహాది శుభకార్యాలకు
కావలసిన మేలిరకం వస్త్రాలు
పద్మ వస్త్రాయని సగర్వంగా చెప్పుకుంటున్నాము
బేజారస్-చెంగుచీరలు
కంచి అండ్ లక్నో జరీపట్టు
చీరెలు
DAYAL'S TILAK ROAD HYDERABAD
తిలక్ రోడ్, అబిడ్స్ క్రాస్‌రోడ్,
హైదరాబాద్, ఫోన్: 45975
(Khan & Sons)

స్కూలు యూనిఫారాల నిమిత్తం
బిన్నీస్
కేస్‌మెంట్
మిల్‌క్లాత్ రకపు అన్ని రంగులలో లభించును
తేజూ మిల్స్
సెక్రటేరియట్ ఎంపోరియం,
ఉపాధ్యాయ కాంప్లెక్స్, సికింద్రాబాద్
(AESPEE)

సంపుటి : 10 సంచిక 240 * సికిందరాబాద్ 4—6—1970 గురువారం * 6 పేజీలు : 12 పైసలు

భారీపరిశ్రమలకు లైసెన్సులు మంజూరుచేసే విధానం సవరణ

చిన్నపరిశ్రమలనుండి సరకులు కొనడం నిర్బంధం చేయనున్నట్టు మంత్రి ఫక్రుద్దీన్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3

దేశంలోని లఘు పరిశ్రమలు ఉత్పత్తి చేసే యంత్రాలు, సామగ్రిని, ఇతర వస్తువులను కొనే పారిశ్రామిక వేత్తలకే కొత్తగా పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రభుత్వం లైసెన్సులు ఇస్తుందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ యువ పారిశ్రామికవేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

ఇకనుండి పెద్దపరిశ్రమలను స్థాపించదలచేవారు కొనవలసిన అనుబంధపరిశ్రమలను ఎక్కువగా చిన్నవి సే వారికి అనుమతి ఇవ్వకుండా లఘుపరిశ్రమలు ఉత్పత్తి చేసే సామగ్రిని కొనాలనే నియమాన్ని ప్రభుత్వం విధించేలా చేస్తామని ఆయన అన్నారు.

మన దేశంలో తయారుచేయలేని వస్తువు సామగ్రిని మాత్రమే ఉత్పత్తి చేయించ వలసిన భారత ప్రభుత్వ విధానమని ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ కనీసం పదు సంవత్సరాల క్రితం దేశం పారిశ్రామిక రంగంలో ఉన్నత స్థాయిని సాధించి ఉండేదని ఆయన అన్నారు.

భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధి 7.5 శాతం జరుగుతుందని అంచనా. పరిశ్రమల విభాగంలో భారత దేశం సాధించిన అభివృద్ధి 30 నుండి 35 శాతమని ప్రపంచబ్యాంకు నివేదికలు ఈ మధ్య తెలియజేశాయని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రి అన్నారు.

మన దేశపు ఎగుమతి వ్యాపారంలో వర్తమాన వ్యాపారం రెండుసంవత్సరాల క్రితం ఎదుర్కొన్నట్లు ఆటంకాలు ఉండబోవని ఇప్పుడు అలాంటి 300 కోట్లకు తగ్గిందని నిరుద్యోగులకు ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం ఎగుమతులను పెంచడం వల్ల ఈలోటును పూర్తిగా నివారించ వచ్చని ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అభిప్రాయ పడినారు.

పరిశ్రమల సాధనలో విదేశీ సహకారాన్ని ఆమోదించే విషయం చేస్తున్నాడనే నిందను తన పై మోపకుండుటకు కేంద్ర మంత్రి అన్నారు. విదేశీ సహకారాన్ని విస్మరించడం గురించి ప్రస్తావిస్తూ పరిశ్రమలలోను జాతీయ ప్రయోజనాలకు భంగం కాని విధంగా విదేశీ సహకారాన్ని స్వీకరించాలని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు. భారత ప్రభుత్వం పరిశ్రమ విధానాన్ని అనుసరిస్తున్నదని అయన చెప్పారు.

[illegible] ఇరుగు పొరుగు ఎగుమతి దేశంలోని అరువందల యూనిట్లలో పాలుపంచుకునేలా చిన్నతరహా పరిశ్రమల విభాగంలోనే ఉన్నాయని, మరిం ఎగుమతిచేసే వస్తువుల వాణిజ్యాన్ని పెంచాలంటే ప్రతిపాదనలు ఇవి ప్రోత్సహకమైన విధానమని పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రి పేర్కొన్నారు.

అన్ని ప్రాంతాలలో సమతుల్యంగా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈమధ్యనే జాతీయాభివృద్ధి మండలి ప్రతి వెనుకబడిన రాష్ట్రంలో రెండు జిల్లాలను ఎంపిక చేసి పారిశ్రామికంగా అభివృద్ధి పరిచాలని కేంద్రప్రభుత్వం ఈసందర్భంగా అయ్యేఖర్చు లో పరిశ్రమలను స్థాపించాలని అభివృద్ధిసీలలో ఉన్నరాష్ట్రాలలో ఒక జిల్లాను ఎంపిక చేసి పారిశ్రామికంగా అభివృద్ధి పరిచాలని సిఫారసు చేసిందని అయన తెలియాగు నిరుద్యోగులుగా ఉన్న నిపుణులైన పనివారిలో ఇంజనీర్ సంఖ్య మన దేశంలో ప్రస్తుతం 5 లక్షలున్నదని ఇది వార్షిక ప్రణాళికాంతానికి లక్షకు అందుకొంటుందని బ్యాంకుల జాతీయీకరణవల్ల వీరిలో చాలా మంది స్వంతంగా పరిశ్రమలు పెట్టుకొనడానికి పిలవుతుందని ఎటి జమానతు ఆవసరంలేకుండా ఇంజనీర్లు స్వంతి పరిశ్రమలను పెట్టుకొనడానికి రెండు లక్షల రూపాయిలవరకు ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదని అయన వెల్లడించారు.

ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న ప్రపంచ కాంగ్రెస్‌మండల ప్రతినిధివర్గానికి హిమాయత్ నగర్‌లోని ఉర్దూ హాలులో సన్మానం జరిగినప్పుడు ఉపముఖ్యమంత్రి శ్రీ జి. వి. నర్సింగరావు ప్రసంగిస్తున్నట్టి ఫొటో (ప్రతినిధి వర్గం సభ్యులు మదాల సిల్వియా హోస్ అమెరికా) అజీజ్ పరీఫ్ ఇరాక్ న్యాయశాఖమంత్రి అతేరీజాయ్ (మన దేశంలో హంగో మాజీరాయబారి) లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

నాలుగవ ప్రణాళిక కాలంలో కొత్తగా 37 రేడియో స్టేషన్లు

కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి ఐ. కె. గుజ్రాల్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 3

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరో ముప్పయి ఏడు రేడియో స్టేషన్లను దేశంలో ఏర్పరచనున్నట్టు కేంద్రసమాచార, బ్రాడ్‌కాస్టింగ్, న్యూస్‌రీల్స్ సహాయమంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఇక్కడి తెలిపారు.

దానికి సంబంధించిన ప్రతిపాదనలు శీఘ్రమే ఖరారు చేసి ప్రసంగించిన విశాఖపట్టణం నుండి ఆకాశవాణి రేడియో కేంద్రాలను పూర్తిస్థాయి రేడియో స్టేషన్లుగా నాలుగవ ప్రణాళిక కాలంలో మార్చడమవుతుందని ప్రస్తుతం మన దేశంలో అరువది రేడియో కేంద్రాలున్నాయని శ్రీ గుజ్రాల్ అన్నారు.

కడచిన జూలైలో డిల్లీలో యువకుల కొరకు ఏర్పరచిన యువవాణి రేడియో కేంద్రం విజయవంతంగా పని చేస్తున్నదని ఈ విధంగా ప్రభుత్వం ఇటి యువవాణి రేడియో కేంద్రాలను ఆరింటిని ఏర్పాటు చేయ దానికి నిధులు కేటాయించిందని హైదరాబాదులో కూడా అట్టి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. ఇలాంటివి ఏర్పరచే యువవాణి కేంద్రం ఆరు నెలలకుండే బొంబాయిలో ఏర్పరచే యువవాణి కేంద్రం ఈ సంవత్సరం అంతంలోను పనిచేయ ప్రారంభిస్తాయి జమ్మూలో కూడా యువవాణి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.

ఫార్మర్ మేగజీన్‌లో నేడు అనే శీర్షికతో వ్యవసాయానికి సంబంధించిన ప్రసారం చేసిన విధంగానే కొన్ని మంచిలోగా నేడు అనే శీర్షికతో ప్రసారాలను హైదరాబాదుతో సహా ఆరు రేడియో కేంద్రాలలో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు.

ఈ సంవత్సరం విజయవాడలో కూడా పి. టి. వి. కాలను ఏర్పాటు చేస్తామని హైదరాబాదుకు రేడియో పాటో పంపిణీ విస్తరించే విషయం ఆలోచిస్తామని శ్రీ గుజ్రాల్ అన్నారు.

రేడియో ప్రెస్ కమిటీకి నియమించబడిన సమయం ఆవన్నదైందని అయన అభిప్రాయ పడినారు.

ఆలిండియా రేడియోలో వార్తల ప్రసారి సమయాన్ని ప్రస్తుతం ఉన్న పదిహేను నిముషాలనుంచి పది నిముషాలకు తగ్గించే అవకాశమున్నదని రోజుకు రెండుమార్లు భారతీయ వార్తలను ప్రసారంలో విషయం కూడా ప్రతిపత్తం ఆలోచనలోనుందని కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్ శాఖ సహాయమంత్రి తెలిపారు.

నైలాన్ సోషలిజం

పట్నా, జూన్ 3 (పి. టి. ఐ.)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సోషలిజం నైలాన్ సోషలిజమని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా విమర్శించారు.

ఇటీవల మూడు నైలాన్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం లైసెన్సు లిచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ మిశ్రా పూర్ణియా పెంచిరాణి ప్రజలకు రోటీ దొరకడం లేదనీ, కోకులు తినమన్నట్టు ఒక్క దానికోసానికి [illegible] గుడకూడా లేక లేదలు [illegible] కడుతూంటే శ్రీమతి [illegible] గాంధి "నైలాన్ కోకు[illegible]" అని అంటున్నారని అన్నా[illegible]

సెకిళ్ల ధరల హెచ్చింపునకు కేంద్రం అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 3 యు. ఎన్. ఐ.)

సైకిళ్ల ధరలను 9 రూపాయల 50 పైసల నుండి హెచ్చించేందుకు కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వ శాఖ అనుమతించినట్లు తెలిసింది.

1970 జనవరి 1 వ తేదీలో అమలులో ఉన్న సైకిళ్ల అమ్మకం ధరపై హెచ్చింపు ఉంటుంది.

ఉత్పత్తిదారు పేరు గల దృఢమైన సైకిళ్ల విషయంలో లాభాలు తగ్గినచో వాటి ధరలను 16 రూపాయల 50 పైసల వరకు హెచ్చించుటకు సైకిళ్ల ఉత్పత్తిదారులు కోరారు.

పారిశ్రామిక వేత్తలకు తాము అనుమతించిన హెచ్చింపు ధరే [illegible] పోటీ ఉత్పత్తి ఖర్చులతో పోలిస్తే లాభాలు పొందటానికి ఇందులో అవకాశం ఉన్నదని పరిశ్రమల మంత్రిత్వశాఖ భావిస్తున్నది.

సైకిళ్ల ధరలపై [illegible] లేదు అయితే సైకిళ్ల ఉత్పత్తి ధరలు ముందుగా ప్రభుత్వం నుండి అనుమతి పొందకుండా తమంతట తాము వాటి ధరలను పెంచటానికి వీలు లేదు.

మారిషస్ ప్రధానితో ఇందిర చర్చలు

పోర్టులూయిస్, జూన్ 3 (పి టి ఐ)

ప్రస్తుతం మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా ఆదివారం శ్రీ శివసాగర్ రామగులాంతో మొదటి రౌండు చర్చలు జరిపారు.

గంటసేపు సాగిన ఈ సంభాషణలలో ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఆర్థికరంగాలలో సంబంధాలను సన్నిహితం చేసేందుకు గ్రహించవలసిన చర్యలను వారు పరిశీలించారు.

ఇతర విషయాలతో పాటు మారిషస్‌లో భారతదేశం నెలకొల్పే ప్రాజెక్టులను గురించి వారు చర్చించినట్టు తెలిసింది.

మారిషస్ ఆర్థికాభివృద్ధికోసం భారత సాంకేతిక నిపుణులు ఇప్పటికే అదేశ అధికారులకు సహాయపడుతున్నారు. అయితే భారత దేశం నుండి మరింత సహాయం పొందాలని మారిషస్ ప్రధాని ఆసక్తితో ఉన్నట్లు తెలిసింది.

మరి ముగురు నక్సలైట్ల అరెస్టు

హైదరాబాద్ జూన్ 3 యు ఎన్ ఐ)

నెల్లూరు జిల్లాలోని కోడూరులోని కేసుతో సంబంధం ఉన్న మరి ముగురు నక్సలైట్లను నిన్న అరెస్టు చేసినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన ఒక అధికార సమాచారం వల్ల తెలిసింది.

దీనితో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 25కు పెరిగింది

పెరూ భూకంప బాధితులకు బాలుని విరాళం

భావనగర్ జూన్ 3 (యు ఎన్ ఐ)

పెరూ భూకంప బాధితుల గాదలు ఇక్కడ ఒక సాధారణ బాలుని హృదయాన్ని కలచివేశాయి

విహార యాత్రకోసం తలిదండ్రులు తనకిచ్చిన ఏబది ఒక్క రూపాయల మొత్తాన్ని వాళ్లవి తరగతి చదువుతున్న హరిష్ జి రాజ్ అనే బాలుడు నిరాడంబర యాత్రకు సరిలా న్ని పంపించి పెరూ భూకంప బాధితుల సహాయానికి వినియోగించవలసిందిగా కోరుతూ రిక్షకు పంపించాడు.

కృత్రిమంగా జీవాణువు సృష్టి

మాడిసన్ విస్కాన్సిన్, జూన్ 3 (యు పి ఐ, ఎ. పి)

జీవాణువును కృత్రిమంగా సృష్టించినట్లు నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ హరగోబింద్ ఖొరానా ప్రకటించారు. జీవాణువులు పంచభూతాలకు అతీతమైనవి. జీవశక్తియే అన్నింటికీ ఇవి మూలం.

ఒక టెస్టు ట్యూబ్‌లో కొన్నిరసాయనాల సంయోగంద్వారా ఈ కృత్రిమ జీవాణువును సృష్టించారు.

ఈఆవిష్కరణవల్ల మానవులు, జంతువులలో లోపాలను సవరించటమే కాకుండా చివరకు ఒక ప్రాణిని సృష్టించటం శాస్త్రవేత్తలకు సాధ్యం కావచ్చునని అయిన అన్నారు.

జీవాణువులకు సంబంధించిన అతి సూక్ష్మ వ్యాధి, కొన్ని మానసిక వ్యాధులకు గురైన రోగుల జీవకణాలకు సరియైన జీవాణువులను సరిపరా చేయటం ద్వారా, ఆ వ్యాధులను బాగు చేయటం కొంత కాలానికి సాధ్యం కావచ్చునని శ్రీ ఖొరానా తెలిపారు మానవుల ఇతర లక్షణాలనుకూడా ఇదే విధంగా మార్చివేయవచ్చునని అయిన అన్నారు.

శాస్త్రవేత్తలు ఇంతకుముందు జీవాణువులనుండి చిన్న మొత్తాలలో కొంత జీవపదార్థాన్ని తీసుకుని దానినుండి టెస్టు ట్యూబ్‌లో సమూలా జీవపదార్థాన్ని తయారు చేసారు.

అయితే సమూలా జీవాణువు లేకుండా రసాయనాల సంయోగం ద్వారా జీవాణువును సృష్టించటం మొదటి సారిగా శ్రీ ఖొరానా మాత్రమే సాధించగలిగారు.

కాలక్రమంలో వ్యక్తులను కోరుకున్న రూపాలలో తయారు చేయటం, మేధావులుగాను, వ్యాయామ క్రీడాకారులుగాను రూపొందించటం ఈ ఆవిష్కరణవల్ల సాధ్యం కావచ్చునని శ్రీ ఖొరానా తెలిపారు.

ఖైరతాబాద్ ఉపఎన్నిక: శాంతి పరిపాలనకు పోలీసు బందోబస్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్ జూన్ 3

విధానసభకు ఖైరతాబాద్ నియోజకవర్గంనుండి జరిగే ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచారం తీవ్రతరమైనట్లు కొనసాగుతున్నది. అధికార కాంగ్రెస్ తెలంగాణ ప్రజాసమితి అభ్యర్థుల పక్షాన కార్యకర్తలు మధ్యస్థదారులు వివిధ బస్తీలలో పర్యటనలు సమావేశాలను జరుపుతున్నారు

పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎస్. కృష్ణస్వామి ఉభయ అభ్యర్థులను బలపరచే కార్యకర్తలు వర్గాల మధ్య ఘర్షణలు జరుగకుండా శాంతిభద్రతలను కాపాడటానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మధ్య ఉభయవర్గాలవారు పరస్పర పడిన కొట్లుకున్న సంఘటనలు కొన్ని జరిగాయి

మృతవీరుల సంస్మరణ

హైదరాబాదులో తెలంగాణా మృతవీరుల సంస్మరణ దినాన్ని జరపారు. గోలకొండాలోని రామమందిర్ లో డిప్యూటీ మేయర్ శ్రీ మ్యాడం రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఆందోళనలో అసువులు బాసిన ప్రొఫెసర్, కిషోర్ కుమార్, ఆనంద్‌కుమార్ ల ఫొటోలను పుష్పమాలాలంకృతం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి పరిషత్ మేయర్ హాజరయినారు. వీరులకు అన్నదానం జరిగింది.

ఆదివారం నేటలో మాజీ కౌన్సిలర్ అడ్వొకేట్ శ్రీ పి. ఆర్. రెడ్డి అధ్యక్షతన మృతవీరుల సంస్మరణ సభ జరిగింది.

మాజీ రెడ్డిపల్లి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కె. ప్రభాకర్ ఖైరతాబాద్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న శ్రీ జాంగం కృష్ణ అభ్యర్థి

(మిగతా 6 వ పేజీలో)

విధాన పరిషత్తుకు అధికార కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

నెల్లూరు జూన్ 3(పి టి ఐ)

రాష్ట్ర విధానపరిషత్తుకు నెల్లూరు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీయుతులు గుమ్మపాటి రామచంద్రారెడ్డి దేగా రామగోపాలరెడ్డి పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించారు

పోటీలేకుండా ఎన్నికైనందుకు వీరిరువురిని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి అభినందించారు.

హైదరాబాద్, జూన్ 3

శ్రీ మునీర్ జమాల్, సంబాదకత్వాన ప్రస్తుతం వారి పత్రికగా వస్తున్న లీడర్ నేటి నుండి సాయంకాలం దినపత్రికగా కూడా రాలదు. ఇందుకు సంబంధించి డిక్లరేషను దాఖలు చెయ్యడం జరిగింది.

అందాల పోటీల పట్ల 'మిస్ వెనాడ్' అమ్మని అసక్తి

కోజికోడ్, జూన్ 3 (యు ఎన్ ఐ)

ఆదివారం "మిస్ వైనాడ్" అందాల పోటీలో గెలుపొందిన గిరిజన యువతి కుమారి అమ్మని ఇతరి అందాల పోటీలలోకూడా పాల్గొనటానికి ప్రోత్సాహం ప్రకటించింది.

ఈ విషయాన్ని యు. ఎన్. ఐ విలేకరికి తెలియజేస్తూ, తనకు అందాల పోటీలో లభించిన డబ్బును తన తిమ్మడి అభివృద్ధికు వినియోగించాలని కోరుకున్నానని ఈనవాణి" అన్నది

అమ్మని వయసు 22 సంవత్సరాలు. ఈమె ఒక ఇంజనీరు ఇంటిలో పనిచేస్తున్నది

"మిస్ వైనాడ్" అందాల పోటీలో పాల్గొన్న 30 మందిలో ఈ మెను అత్యధిక సౌందర్యవతిగా ఎంపిక చేసారు.

జమాబందిపని ఆగస్టుకు వాయిదా

హైదరాబాద్, జూన్ 3

1969 సంవత్సరం జరుగుతుంది పనిని ఈ సంవత్సరం ఆగస్టు నెలకు రాష్ట్రప్రభుత్వం వాయిదా వేసినదని తెలంగాణా గ్రామ సర్వీస్ దారుల సంఘం ప్రధాన కార్యదర్శి సి. లక్ష్మీనరసింహారావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు చేశారు.

వ్యవసాయానికి అంధత్వం అడ్డుకాదు

న్యూఢిల్లీ, జూన్ 3 (యు ఎన్ ఐ)

వ్యవసాయం చేయటానికి అంధత్వం అడ్డుకాదని అహమ్మదాబాద్‌లోని కేయా పాటీకి చెందిన శ్రీ దోంధాడ్ గోవిందభాయ్ పటేల్ అనే రైతు నిరూపించారు.

అంధుడైనప్పటికీ శ్రీ పటేల్ తన ఆరు హెక్టారుల భూమిలో అల్లం కూరగాయలు పత్తి, గోధుమ పప్పు మున్నగు అనేక రకాల పంటలు పండించినట్లు అధికారవర్గాలవల్ల తెలిసింది

"నేను వ్యక్తిద్వారా వ్యవసాయం చేసే రైతులని నేను పెరుగు చూడలేనప్పటికీ వాని పరిణతిని స్పర్శ, ద్వారా తెలుసుకోగలను నా పంటలను స్వయంగా రక్షించుకోగలను" అని శ్రీ పటేల్ అన్నారు

వ్యవసాయ పనులన్నిటిని తాను చక్కగా చేయగలిగినప్పటికీ పొలం దున్నటానికి మాత్రం ఇతరుల సహాయం పొందవలసి వస్తుందని ఆయన తెలిపారు.

లేఖితోసహా ఐదుగురు విలేఖరులు సజీవంగా ఉన్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 3(పి.టి.ఐ)

కంబోడియాలో గల్లంతయిన ఎనుమందుగురు విలేకరులలో ఐదుగురు సజీవంగా వియత్ కాంగ్ నిర్బంధంలో ఉన్నట్టు ఒకరి శవం లభించినట్టు వాయిస్ ఆఫ్ అమెరికా నేడు ప్రకటించింది. భారత ప్రెస్ ఫొటోగ్రాఫర్ శ్రీ రమేష్ తేజీ సజీవంగా ఉన్న ఐదుగురిలో ఉన్నారు.

శ్రీ పురుషులారా!
మంచివి చూడండి. మంచివాటికి దయచేయండి. మంచివి కొనండి.
ప్యూర్ సిల్క్‌లు మరియు మిల్ చేసిన చీరెల ఇతర నమూనాలకు
జీవన్స్‌కు దయచేయండి
రు: 11-00 నుంచి స్క్రీన్ ప్రింటెడ్ వాయిల్ చీరెలు గలవు
అందమైన బ్రష్‌పెయింట్ చేసిన కోటా చీరెలు
అనేక అధునాతనమైన నమూనాలు గలవు
పురుషులారా!
టెరిన్, టెరికాటన్, కాటన్ సూటింగులు షర్టింగులలో
మేలురకం మాతన నమూనాలకు దయచేయండి
మరువకండి:
'జీవన్స్' చౌక ధరకు మేలు రకములు లభిస్తాయి
జీవన్ బ్రదర్స్
4-5-257, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-1. ఫోన్: 46064
(KIRON)

పంచాంగం

గురువారం, జూన్ 4

శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ మాసం శుక్ల పక్షం సూర్యోదయం గం. 5.51 నిముషాలకు. తిథి పంచమి రోహిణి మధ్యాహ్నం గం. 2.49 నిముషాల వరకు తర్వాత షష్ఠి వర్జ్యం. ఉదయం గం. 6.32 నిముషాల నుండి గం. 8.11 నిముషాల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయం ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, పెళ్ళి లేవనుకూ క్రీడారంభ సంబంధవిషయములకూ, గృహప్రవేశ తుండు మార్గములకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ, పెళ్ళి లేవనకూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపారరంగం:- వెండి బంగారములు యధాతథము గానుండును. మూనెలు. మూ నెగింజలు ప్రతి జనపదారి స్థానములు పేరు. ధర తిగ్గును

ఆంధ్ర భూమి

గురువారం, 4 జూన్ 1970

విమర్శల ఆంతర్యం

వెలుగు చీకటులూ, సుఖమూ, బాధా, వేటి అవసవ్య విధానాలమంది

ఉదయించే రేపటి వికిర సమాజం,- ఆందోళనా, బహుళా కొంత అరాచకం,- వీటన్నింటినీ కొన్ని సమయాలలో ప్రతి దేశమూ (అనగా జనావళి) అనుభవించక తప్పదు,

ఎదుట కావవచ్చే దృశ్యం అయోమయంగా ఉంటుంది;- "మన వయవం ఎక్కడికి?"- అని ఒక వొకడు ప్రశ్నిస్తారు;- సమాధానం దొరకదు;- పాలకులు ఎన్ని హామీలిచ్చినా, వాటిలో అశేష జనావళికి విజం ధ్వనించదు.

జనాళ మనదేశం అటువంటి పరిణామ దశలో ఉంది;- మనకు వంద సంవత్సరాలపాటు బ్రిటిష్ పాలకులు దృఢమయిన ప్రభుత్వ యంత్రాంగాన్ని వెలకొల్పి పరిపాలించారు;- దాస్య విమోచనం కొరకు చిరకాలం ఉద్యమం నడిచినా, దేశంలో అయోమయం ఏర్పడే ప్రమాదం వచ్చిందని ఎవరూ భావించలేదు,

-"భావించలేదు." అది ముఖ్యాంశం. రాజకీయ స్వతంత్రత చేకూరి, దేశం రెండు గా చీలిన సమయంలో, కారుమేఘాలు అలముకుని, రాజకీయ సుస్థిరతకుంచి ఆందోళన చెందాము;- ఇతే - అతి స్వల్పకాలంలోనే. అనగా ఒకటి రెండు మాసాలలోనే,- విరాధార భయం పటాపంచలయింది.

పండిత నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్రబాబు, రాజాజీ,- వంటి మహామహులు మేరునగధీరులవలె నిలబడి దేశాన్ని సంరక్షించారు;- సుందర భవితవ్యానికి పునాదులు వేశారు.

నెహ్రూ హయాంలోనే ప్రమంతా నీతి బాహ్య రాజకీయాలు పెరిగినా, దేశపురోగతికి అవరోధంగా పరిణమించినా, జనం అవి గర్హించారు గానీ. తీవ్రంగా విరమించారు గానీ, రాజకీయ [illegible] చెడుతుందని బెంగపడలేదు.

1967 తరువాత పురాణవ్యాధి పొటమరించింది;- పతనం వంటి కాంగ్రెస్‌పార్టీ నిలవునా చీలిపోయింది, అనంతర పరిణామాలు అందరకూ తెలుసును.

దేశంలోని అరాచక పద్ధతి రాజకీయాలను పరికించిన జెనరల్ కరియప్పగారు, ఇటీవల అకస్మాత్తుగా,- ప్రకటన - లేక హెచ్చరిక రూపంలో,- ఒక బాంబు విసిరారు.

స్వతంత్రం పొందించిన తరువాత, దేశ రక్షణదళాలకు సర్వసేనాధిపతిగా ఉన్నత హోదా అందుకున్న మొదటి భారతీయుడాయన.

ఆయన దేశాభిమానాన్ని శంకించడం అసంభవం;- అందులో ఎవరికీ తీసిపోరు;- "కొంతకాలంపాటు మన దేశానికి మిలిటరీ పరిపాలన అవసరం;-" అన్నారు;- పదజాలం అక్షరాలా అది కాదుగానీ, అలాంటి భావాన్ని ప్రకటించారు.

మరుక్షణంనుండీ దుమారం చెలరేగింది;- ప్రధాన మంత్రి పంచాయితీ సర్పంచ్‌వరకూ,- అన్ని శ్రేణులవారూ కరియప్పగారి ప్రకటనను ఖండించారు;- పయోజారం వలన ఆయన మానసిక ఆరోగ్యం సరిగాలేదని తీర్మానించారు,- వింధనీ తీసుకున్న మిలిటరీ ఉన్నతాధికారులు ఆ విధంగా అనకూలా చెవాకులా మాటాడడం క్షంతవ్యం కాదన్నారు.

జెనరల్ కరియప్పగారు తొందరపాటు ప్రకటన చేశారు;- అంతవరకూ విజం;- ఐతే,- అంతమాత్రాన ఆయనకు మతి సరిగా లేదనడం చాలా అనుచితం;- వేటి వరకూ ఆయనలో పయోధార సంజనిత చాంచల్యం కానరాదు; మేధావదసాధారణుడాయన.

అటు తరువాత, తన ప్రకటన ఆంతర్యాన్ని ఆయనే వివరించారు;- మిలిటరీ పరిపాలనను ఆయన కోరడంలేదు;- ఐతే దేశ భవితవ్యాన్ని విస్మరించి, అనవసరంగా పదవీ రాజకీయాల నీతిబాహ్య శైలిలో విమర్శులయిన రాజకీయ వేతలను పాక్ ట్రబుల్ మెంట్ అవసరమని భావించి ఒక ఛెణుకు విసిరానన్నారు.

కరియప్పగారి ప్రకటనను తీవ్రంగా అందరూ వెలువరించిన ఆగ్రహానికి జెనరల్ కుమారమంగళమీగారు కరియప్పగారి పక్షాన జవాబు చెప్పారు. ముఖ్యాంశాలు ఇవి:- (1) మిలిటరీ వారికి అలాంటి భావాలు ఏ కోశాలాలేవు;- ముమ్మందు ఉండవు;- (2) కరియప్పగారు దేశంలోని రాజకీయ వేతల వడపడిక చూసి, భరించలేక, నిండు దేశాభిమానంతో ఏదో అన్నారు;- అందువలన, ఆయనను దూషించే కార్యక్రమాన్ని విరమించి, రాజకీయ పక్షాల వారందరూ ఆత్మశోధన చేసుకోవడం వారికి.- దేశానికి శ్రేయస్కరం.

కుమార మంగళంగారి వివరణలో ఆక్షేపణీయాంశం ఏదీ లేదు;- కోపం అనవసరం;- విశాల భారత దేశంలో మిలిటరీ పరిపాలన ఎన్నడూ రానేరదు; ప్రజలే వ్యతిరేకిస్తారు.

రక్షణ దళాలు సివిలియన్ అధికారానికి లోబడి పనిచేయాలి;- దేశాన్ని, రాజకీయ నాయకులే పరిపాలించాలి;- వారే ప్రజా ప్రతినిధులు; దేశ [illegible] ముంచినా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ [illegible] బాధ్యతను రాజకీయ నాయకులకే అప్పగించాలి;- వేడు కరియప్పగారుగాని, కుమార మంగళం గారుకాని సమస్యకారు;- జాతీయ నాయకులు సమస్యగా పరిణమించారు;- ఎవరు జాతీయ నాయకులు ?- తమ పదవుల సంరక్షణకంటె దేశ సౌభాగ్యం అమూల్యమని భావించేవారు;- పార్టీ ప్రయోజనాలకోసం నైతిక విలువలను సమయానుకూలంగా మార్చకుండా, ఆదర్శాలను సంరక్షించేవారు;- పోపులిజమ్ పేరిట బడుగు జీవుల పేదరికాన్ని ఇంకా ఎక్కువ చేయనివారు;- కొందరు ధనవ్యామోహాలను పెంచి పోషించి, తమకు నచ్చనివారిని శిక్షించాలనే చెడుకోరిక లేనివారు; తమ పార్టీలోని అవినీతి పరుల చర్యలను ఖండించి, బయటకు గెంటివేసేవారు;- కుల, మత, ప్రాంతీయ, దురభిమానాలను అన్నింటినీ పక్షపాత రహితంగా ఖండించి శిక్షించేవారు.

అలాంటివారు జాతీయనాయకులు -అటువంటి మహనీయులకు కొరత ఏర్పడింది;- అధికార వ్యామోహం పెరిగింది;- అవకతవక విధానాలు అయోమయాన్ని పెంచుతున్నాయి. జనానికి రాజకీయాలంటే విశ్వాసం హరించింది;- మేధావులు దూరంగా ఉంటున్నారు.

ఇదొక పరిణామదశ;- చీకటి అలముకుంటున్నది;- రాజకీయాలు కావాలిగాని, వాటి నడక మారాలి;- వేటి నాయకులకు ఇది ఆఖరు అవకాశం;- కరియప్ప విమర్శించినా, జనం విసుగు చెందినా,- రాజకీయ వ్యవస్థ మారాలని ఎవరూ అనడంలేదు;- నాయకుల దృష్టి వికసించాలంటున్నారు.



కేంద్ర సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ "థ్రిల్" అనుపత్రికను ఆవిష్కరించి దాని మొదటి ప్రతిని కేంద్రవ్యవసాయశాఖ ఉపమంత్రి మహమ్మద్ యూనుస్ సలీంకు అందజేస్తున్నప్పటి ఫొటో "థ్రిల్" పత్రికా సంపాదకుడు అల్లా ఉద్దీన్ హాలీకను కూడ ఈ ఫొటోలో చూడవచ్చు

ఎర్రగుంట పంచాయతీలో గొట్టపుబావులు

హైదరాబాదు, జూన్ 3

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి, గత శుక్రవారం నాడు, కడపజిల్లా ఎర్రగుంట పంచాయతీ అధ్యక్షులతో జరిగిన బహిరంగ సభలో ప్రపంచ గ్రామీణ పన్నులద్వారా ప్రజలనుండి ఆదాయం లభిస్తున్నందున ప్రభుత్వ పంచాయతీ నిధులను సక్రమంగా వినియోగించాలని చెప్పారు.

ఎర్రగుంట్ల పంచాయతీలోని రాజీవనం గ్రామంలో కలెక్టరు గొట్టపుబావి రిజర్వాయరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు గొట్టపుబావి నీటి పరిపాలన పథకం అమలుకు కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు

గ్రామంలో 3 గొట్టపుబావులు తవ్వబడుతున్నాయని ఆయన అన్నారు 11,900 రూపాయల ఖర్చుతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించబడిందనీ, 19,000 రూపాయల ఖర్చుతో మరొక రిజర్వాయర్ నిర్మించబడుతుందనీ కలెక్టరు వెలడించారు. కాటన్ పీడిత ప్రాంతాల అభివృద్ధికింద జిల్లా పన్నుగా వసూలయిన కోటి రూపాయలలో, 10 లక్షలు రక్షిత మంచినీటి పరిపాలన పథకం, గ్రామీణ నీటిపారుదల పథకాలకు కేటాయించారని ఆయన అన్నారు

గొట్టపుబావుల త్రవ్వకానికి అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వం భరిస్తున్నదనీ, పంపుసెట్లు నెలకొల్పడానికి నిర్వహణకు పంచాయతీ నిధులు మంజూరు చేస్తున్నదని కలెక్టరు అన్నారు

తిమ్మ పంచాయతీకి ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నందుకు ఎర్రగుంట్ల ఓటర్లను కలెక్టరు అభినందించారు

గానీయులను అభివృద్ధిపరుచుటలో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు శ్రీ పి. బసిరెడ్డి ప్రసంగిస్తూ బాధ్యతగల పదవులను నిజాయితీ సేవాపరిశీలన వ్యక్తులను ఎన్నుకోవాలని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి పథకాల నిమిత్తం కేంద్రం మంజూరుచేసిన రు. 2 కోటలకు తోడు ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం రాష్ట్రాలపేరుకు రు. 4 కోటలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. అభివృద్ధిపనులకు గాను మరో రు 1.5 కోటలను మంజూరు చేస్తారని ఆయన అన్నారు. గ్రామీణ విద్యాభివృద్ధికరణకు రు. 55 లక్షలు కేటాయించారని ప్రస్తుతసంవత్సరంలో యీజిల్లాలో 85 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుందని ఆయన అన్నారు.

చైనాలో శిక్షణ పొందిన 60 మంది నాగ విద్రోహులు నాగాలాండ్‌లో ప్రవేశం

కోహిమా, జూన్ 3 (యు.ఎన్.ఐ)

చైనాలో శిక్షణపొందిన 60 మంది అజ్ఞాత నాగాలు, నాగాలాండ్-బర్మా సరిహద్దు ద్వారా నాగాలాండ్‌లోని త్యుయెన్ సాంగ్ జిల్లాలోనికి ఇటీవల చొచ్చుకువచ్చినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

గత మాసంలో, ఆ ప్రాంతంలోకల మన సైనిక శిబిరంపై వారు దాడి చేసినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు.

నాగా విద్రోహులు చొచ్చుకు వచ్చినప్పటి నుండి అందదంతోనే, వారినివెట్టుకోడానికి ఆ ప్రాంతంలోని అడవులన్నింటినీ భద్రతాదళాల వారు గాలిస్తున్నారు.

అజ్ఞాత నాగాదళానికి నాయకుడెవరో ఇంతవరకు తెలియదు కాని 1967లో చైనాలోని యూనాన్ ప్రాంతంలో గెరిల్లా శిక్షణకు వెళ్ళిన ఫిజో అజ్ఞాత నాగా సేనానికి నాయకత్వం వహించిన మోవియో వాలబటీరు ఈ బృందంలో ఉన్నట్టు భావిస్తున్నారు

1967 తిరాతి జనవరి పౌసిల్ (అప్పటి బిగేడియర్) తో సహా ఆ బృందంలోని పట్టుబడినతూ నాగాలాండ్ తిరిగివచ్చారు కాని, మోవియో మాత్రం అక్కడే ఉండిపోయాడు

ఐరోపా దేశాలలో ఆచార్య అండ్‌షేర్ లోబో పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 3

ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆచార్య అండ్‌షేర్ లోబో చెకోస్లావేకియా, తూర్పు జర్మనీ, హంగరీ, పోలియట్ యూనియన్‌లలో ఆరు రోజు వారాలపాటు పర్యటనకై గత 29 న బయలుదేరి వెళ్ళారు ఈ దేశాలతో మనకు నడిచిన సాంస్కృతిక వినిమయ కార్యక్రమంక్రింద ఆచార్య లోబో పర్యటన ఏర్పాటైనది. చెకోస్లోవేకియా రాజధాని ప్రాగ్ నగరంలో జరిగే శీతాకాలపు వేడుకలలో ఆయన భారతీ ప్రభుత్వం తరుపున పరిశీలకుడిగా పాల్గొంటారు. ఆ వేడుకలలో పాల్గొనవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ చెకోస్లోవేకియా ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పంపించింది.

పేరొందిన వాద్య నిపుణుడు శ్రీ పి. ఎస్. నారాయణ్, ఆచార్య లోబోను తూర్పు జర్మనీలో జూన్ 5వ తేదీన కలుసుకొంటారు. అక్కడనుంచి వారు ఇద్దరూ కలిసి, హంగరీ సోవియట్ రిపబ్లిక్ లందరికంటే, ఆ దేశాల సంగీత విద్వాంసులను కలుసుకొని వారు జరుపుతారు సంగీత కచేరీలు చేస్తారు.

ఆగస్టు 17 న ఢిల్లీలో జుడాయి ఖద్దుత్ గార్ల మహాసభ

న్యూఢిల్లీ, జూన్ 3 (యు. ఎన్. ఐ)

ఆగస్టు నెలలో జరిగే అఖిల భారత ఇస్రాయిలీ బిగాదరీ ఖుదాయి ఖిద్మత్ గార్ల మహాసభ ఆగస్టు 16 న తేదీన ఢిల్లీలో జరుగుతుంది. సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

దేశం నలుమూలల నుండీ 600 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని, ఈ సందర్భంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ షేక్ అబులాల్ పంతికాలతో ఆహ్వానాలు పంపబడాయనీ ఈ ఉద్యమ అడిహాక్ కమిటీ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ తెలియ జేశారు.

ఈ ఉద్యమం అధికార ప్రతిపత్తిని పొందటం ఈ సమావేశంలో జరుగుతుంది

దేశంలో జాతీయ సమైక్యతనూ మతసామరస్యాన్నీ పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు

హిందువులూ ముస్లిములే కాక, పార్సీలు సిక్కులూ క్రైస్తవులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

విదేశాలకు పంపే తపాలా రిజిస్ట్రేషన్ రుసుము హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 3

మన దేశంనుండి విదేశాలకు పంపే పత్రికలు, బట్టీలు మొదలైన తపాలా రిజిస్టరు చేసేందుకు గాను వసూలు చేస్తున్న రుసుమును రిజిస్టరు పోను 75 పైసల నుంచి 95 పైసలకు పెంచారు. ఈకొత్త చార్జీ జూన్ 1వ తేదీనుంచి అమలులోకి వచ్చింది అయితే ఏ మొత్తంగా పంపే తపాలా, బల్క్ బుక్ పోస్టు రిజిస్ట్రేషనుకు వసూలు చేస్తున్న రుసుంలో మార్పులేదు

నేపాల్, పాకిస్తాన్ దేశాలకు పంపే తపాలా రిజిస్ట్రేషన్ రుసుమును గత నెల 15వ తేదీనుంచి 95 పైసలకు పెంచడం జరిగింది. మన దేశంలో తపాలా జీవనం చేయడానికి వసూలు చేస్తున్న రుసుమును పెంచడంతో విదేశాలకు పంపే తపాలా రిజిస్ట్రేషను చార్జి సవరించవలసి వచ్చింది

మంత్రి రాజనరసింహ టెకుమల్ సందర్శన

సంగారెడ్డి, జూన్ 3

రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ రాజనరసింహ ఇటీవల టేకుమల్ గ్రామాన్ని సందర్శించారు.

ఆ గ్రామంలో హరిజనులనుద్దేశించి ప్రసంగిస్తూ పిల్లలకు విద్యా సౌకర్యాల వినియోగానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.

స్టాక్‌హోమ్ వాణిజ్య పదరాసలో భారతీయ శాల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 3

ఈ సంవత్సరం సెప్టెంబరు 2వ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్టాక్‌హోమ్ (స్వీడన్) లో జరుగనున్న రెండవ ఎగ్జిబిషన్ వాణిజ్య ప్రదర్శనలో భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్య శాఖ భారతీయ వస్తువుల ప్రదర్శన శాల ఏర్పాటు చేయనున్నదని తెలిసింది. ఇక్కడ నివసిస్తున్న భారతీయులతో పాటు స్థానికులు కూడా ఈ ప్రదర్శనను సందర్శించి, భారతీయ వస్తువుల నాణ్యతను గుర్తించి, వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారని ఆశించడం జరుగుతుంది. ఈ ప్రదర్శనలో పాల్గొనే భారతీయ సంస్థలు తమ వస్తువులను ప్రదర్శించడానికి ఇక్కడ ఉచితంగా స్థలం కేటాయిస్తారు. ఈ ప్రదర్శనలో ఉన్న నర్సింగ్ సిబ్బంది ఇతర ప్రదేశాలలో ఉన్న నర్సింగ్ సిబ్బంది మొదలైన వివరాలు ఇతర దూర ప్రాంతాలకు తీసుకు వెళ్ళడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ విషయంలో ఇంకా అనేక ఏర్పాటులు గ్రామస్థులు పై అధికారులకు మంచి చేయగలరని ఆశించడం జరుగుతుంది

కాబట్టి జగిత్యాల వైద్యశాలలో లేడీ డాక్టరును నియమించి ఆ విధమైన ఏర్పాటు చేసే గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే స్త్రీలకు సౌకర్యాలు కల్పించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎన్. రాజములు
జి. సత్తయ్య
కరీంనగర్

జనవాక్యం

బెంగుళూరు ఎక్స్‌ప్రెస్

ఆర్యా,

కరీంనగర్ జిల్లా నుండి రాత్రి 10 గంటలకు బయలుదేరే బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఇంతకు పూర్వం యశవంతపుర సర్వీస్‌లో ఆరు బోగీలతో నడిచేది. ఈ ఎక్స్‌ప్రెస్‌ను యశవంతపుర సర్వీస్‌లో ఎందువలనో ఆపడంలేదు. చాలా ఆశ్చర్యం కలుగుతుంది. శివమొగ్గ మొదలైన పట్టణాల వారికి యశవంతపుర సర్వీస్‌కు గానీ, బెంగుళూరు సర్వీస్‌కు గానీ, ఎక్కడ కావలసినా ఇబ్బందులే. కనుక రైల్వే అధికారులు దయతలచి బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను తిరిగి యశవంతపుర రైల్వేసర్వీస్‌లో ఆపే ఏర్పాటు చేయాలని ప్రార్థన

ఇ. రాజలింగం
సైదాబాదు

* * *

మంతనగోడు చెరువుల మరమ్మతుకై విజ్ఞప్తి

ఆర్యా,

ఆత్మకూరు తాలూకాలోని మంతినగోడు గ్రామంలో గ్యాలచెరువు, దేవుని చెరువు, కొనిచెరువు, పెద్దచెరువు అనే నాలుగు చెరువులు ఉన్నాయి ఈ చెరువులకు తూములుకూడా ఉన్నాయి కాని చెరువులకు అడ్డుకట్టలు లేకుండా పడిపోయినందున నీరు వృథా అవుతూ వ్యవసాయానికి లభ్యం కావడంలేదు అధికారులు ఈ చెరువులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయించిన ఎడల చెరువులక్రింది భూములకు పుష్కలంగా నీరు లభించి మెరుగైన వ్యవసాయాభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది చెరువుల మరమ్మతులు పూర్తి అయితే ప్రస్తుతం వృథాగా పడిఉన్న ఎత్తైన భూమి సాగులోకివస్తుంది కాబట్టి ప్రభుత్వాధికారులు ఈ విషయంలో శ్రద్ధతీసుకుని వ్యవసాయాభివృద్ధికి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

టి. శంకరప్ప,
మంతినగోడు
బస్వరాజు.

* * *

సిరిసిల్ల జూనియర్ కాలేజీకి భవనం

ఆర్యా!

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసారు కళాశాలకు ప్రత్యేక భవనంలేక ప్రస్తుతానికి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నడుపుతున్నారు ఇప్పటివరకు ప్రిన్సిపాల్ కాక మరికొందరు అధ్యాపకులు మాత్రమే ఉన్నారు పైన్నుండి ప్రయోగశాల, గ్రంథాలయం ఏర్పాట్లు ఇంతవరకు చేయనందున విద్యార్థులకు అసౌకర్యాలు కల్గుతున్నాయి

కాబట్టి సిరిసిల్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైన్సు ప్రయోగశాల అధ్యాపకులు మొదలైన సౌకర్యాలు ప్రత్యేక భవనానికి అవసరమైన ఏర్పాటు చేయాలని విద్యాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

నాగేంద్ర
సిరిసిల్ల

* * *

జగిత్యాల ఆసుపత్రిలో లేడీ డాక్టర్

ఆర్యా

కరీంనగర్ జిల్లా జగిత్యాల వైద్యశాలలో లేడీ డాక్టర్ లేనందున గ్రామంలోని వారికాక పరిసర ప్రాంతాల నుండి వచ్చే కార్మికులు స్త్రీలు అనారోగ్యముగా ఉన్న ఇతర స్త్రీల విషయంలో ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రసవ శాలలలో స్త్రీలు, పురుషులను పరీక్షించడానికి ఒక డాక్టరు ఉన్నారు ప్రసూతి వార్డులలో ఉన్న కార్మికులు లేడీ డాక్టరు మొదలైన వివరాలు ఇతర దూర ప్రాంతాలకు తీసుకు వెళ్ళవలసి వస్తున్నది. ఈ విషయంలో అనేక ఏర్పాటులు గ్రామస్థులు పై అధికారులకు మంచి చేయగలరని ఆశించడం జరుగుతుంది

కాబట్టి జగిత్యాల వైద్యశాలలో లేడీ డాక్టరును నియమించి ఆ విధమైన ఏర్పాటు చేసే గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే స్త్రీలకు సౌకర్యాలు కల్గించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎన్. రాజములు
జి. సత్తయ్య
కరీంనగర్

నాగర్‌కర్నూల్‌లో గ్రంథాలయం

ఆర్యా

నాగర్‌కర్నూల్ పెద్ద తాలూకా కేంద్రంతో గ్రామంలో దాదాపు ఎన్నో శాతం పాఠశాల విద్యావంతులుఉన్నారు ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు సాధారణ ప్రజలు గ్రామ పనులలో నిమగ్నులై, వ్యవసాయదారులు, వైద్యులు, గ్రంథాలు చదువుకోడానికి ఇక్కడ పరిసరాలలో ఒక గ్రంథాలయంకూడా ఏర్పాటుచేయలేదు వైజ్ఞానికాభివృద్ధి దినదినానికి పెంపొందుతున్న రోజులలోకూడా, నాగర్‌కర్నూల్ ప్రజలు నిత్యము జరుగుతున్న వార్తలను కూడా తెలుసుకోలేక పోతున్నారు.

కాబట్టి నాగర్‌కర్నూల్‌లో గ్రంథాలయం ఏర్పాటుచేసేటందుకు గ్రంథాలు, వార్తాపత్రికలు మొదలైనవి పాఠకులకు సులభంగా లభ్యమయ్యే పద్ధతి యాలు కల్పించాలని గ్రంథాలయ ఉన్నతాధికారులకోరుతున్నాము

పి. నరసింగరావు
నాగర్‌కర్నూల్. పి. లలితాదేవి

* * *

షాద్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు

ఆర్యా,

షాద్‌నగర్ తాలూకా కేంద్రమే కాక ముఖ్యమైన వ్యాపార కేంద్రం. బెంగుళూరు, తిరుపతి, చిత్తూరు కడప కర్నూల్, అనంతపురం, ఆదోని మొదలైన దూర ప్రాంతాలకు వెళ్ళే ఆర్. టి. సి ఎక్స్‌ప్రెస్ బస్సులు లోకల్ సర్వీసులలో ఆపకుండా ఉండే వారు ఈ మధ్య పై ఎక్స్‌ప్రెస్ బస్సులు షాద్‌నగర్‌లో ఆగకుండా వెళ్ళడంవల్ల ఈ గ్రామంలోనివారికాక పరిసర గ్రామాలనుంచి వచ్చి పనిపాటలకు ప్రయాణం చేసే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతూ వారు హైదరాబాదువచ్చి పనిపాటలకు వెళ్ళే బస్సులలో ఎక్కుతున్నారు షాద్‌నగర్ పనులకోసం దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రభుత్వంవారు ఇటీవలనే జూనియర్ కాలేజీ కూడా ఏర్పాటు చేసారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఉన్నాయి

కాబట్టి షాద్‌నగర్‌లో పనిపాటలకు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపి ప్రయాణికులను తీసుకునే ఏర్పాట్లు చేయాలని ఆర్. టి. సి. అధికారులను కోరుతున్నాము.

ఎమ్. సి. ప్రకాష్‌రావు
డి. సురేశ్‌కుమార్
షాద్‌నగర్.



కడతేల్‌లో గత నెల 28వ జరిగిన పాలఉత్పత్తిదారుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తున్నప్పటి ఫొటో

ప్రత్యేక నిధినుండి 6 లక్షల రూపాయలకై నిజామాబాద్ పురపాలక సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విశేషం)

నిజామాబాద్ జూన్ 3

నిజామాబాద్ పురపాలక సంఘం చైర్మన్ వి. నరేందర్‌రావు గారి అధ్యక్షతన సమావేశమై నిజామాబాద్ పట్టణాభివృద్ధి కార్యక్రమాలకై తెలంగాణా అభివృద్ధి నిధుల నుండి ఆరు లక్షల రూపాయలను కేటాయించవలసిందిగా తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని కోరింది. ఆమోదించిన బజారులో దుకాణాలు నిర్మించటానికి ఒక లక్ష రూపాయలు పట్టణంలోని గుడులు డ్రైనేజీ నిర్మించటానికి మూడున్నర లక్షల రూపాయలు సమావేశంలో గౌ. నరేందర్ తెలంగాణా గవర్నర్ వి. విశ్వనాథ్ శాస్త్రీయ లాల్ బహదూర్ శాస్త్రిని స్థానికులు అసమర్థులు కూడా యిచ్చారు.

పురపాలక సభ్యులు డాక్టర్ నరేందర్‌రావుగారి పత్నీమణి శ్రీమతి కమలాదేవిగారి అకాల మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఆ సమావేశం రెండు నిముషాల పాటు మౌనం పాటించింది.

ప్రపంచ శాంతి సంఘం ప్రతినిధులకు నగరంలో సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 3

శాంతి భారతిదేశ మౌలిక సిద్ధాంతం భారతీయ సంస్కృతి నాగరికత వారి పత్రికల్లో ప్రాధాన్యం మర్యాద తీసుకోవడం దేశ ప్రజలు అలవరచుకున్నారు. అశోకుడు, గౌతమబుద్ధుడు మొదలైన మహా పురుషులు శాంతి, సామరస్యాలకు పెట్టిన పాటుపడ్డారని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. నరసింహారావు అన్నారు.

ప్రపంచ శాంతి సంఘం ప్రతినిధుల గౌరవార్థం నిన్న ఇక్కడ జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ నరసింహారావు తమ ప్రసంగంలో పైవిధంగా చెప్పారు. అఖిలభారత శాంతిసంఘం ఆహ్వానంపై ప్రపంచ శాంతి సంఘం ప్రతినిధులు ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్నారు.

ఇక్కడ వివిధ ప్రదేశాలలో పరిస్థితి తీరు పరిశీలిస్తున్నారు. ప్రపంచ శాంతి సంఘం ప్రతినిధులు ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్నారు.

ఇక్కడ వివిధ ప్రదేశాలలో పరిస్థితి తీరు పరిశీలిస్తున్నారు. ప్రపంచ శాంతి సంఘం ప్రతినిధులు తమ ఏడు రోజుల పర్యటనలో తమ అనుభవాలను వివరించారు.

ప్రతినిధులకు వాయిస్‌రాయ్ శ్రీమతి పిలియా మాజీస్ అమెరికాలో యువజనులలో వ్యాపించి ఉన్న అశాంతికి కారణాలను వివరించారు. భారతదేశంలో హైదరాబాదు మాజీ రాయబారి లాసెవ్ రీయ్, ఇతర కొందరు అతిథులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘం కార్యదర్శి శ్రీ త్రివేణి ఎంతో ఆదరణీయుడు అతిథులకు స్వాగతం చెప్పారు. అఖిలభారత శాంతి సంఘం కార్యదర్శి శ్రీ కిశోర్ ప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు.



"ఆంధ్రభూమి", "బ్యాంక్ క్రానికిల్" యజమానులు కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ గుజాల్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సమావేశంలో శ్రీ గుజాల్, బ్యాంక్ క్రానికిల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. మల్లాబాబుతో మాట్లాడుతున్నప్పటి దృశ్యం. శ్రీ గుజాల్ సమాచార మంత్రి శ్రీ ఎ. వెంకటరావు కూడా చిత్రంలో ఉన్నారు.

మకాలు శిఖరంపై జపాన్ యువకుల విజయారోహణ

కాఠ్మండూ, జూన్ 3, (యు ఎన్ ఐ)

ఎవరెస్టు పొరుగునున్న మకాలు శిఖరాన్ని ఇద్దరు జపాను పర్వతారోహకులు ఆరోహించినట్లు నేపాల్ విజ్ఞాన కేంద్రం వారు ప్రకటించారు.

జపాన్ ఆల్పైన్ క్లబ్‌కు చెందిన హనిమి బటంకా (వయస్సు 32) యసాయిటకాకి (వయస్సు 33) అనే ఈ యువకులు 5 23వ తేదీన 27347 మీటర్ల ఎత్తుల ఈ శిఖరాన్ని ఆరోహించారు.

మకాలు శిఖరాన్ని మొట్టమొదట 1955 లో ఫ్రెంచి బృందం ఆరోహించింది.

ఎవరెస్టు విజేత సర్ ఎడ్మండ్ హిల్లరీ ఈ శిఖరాన్ని ఆరోహించడానికి ప్రయత్నించి విఫలుడైనాడు.

మారిషస్‌లో ప్రధాని ఇందిరకు ఘనస్వాగతం

పోర్ట్‌లూయీ, జూన్ 3, (యు ఎన్ ఐ)

మారిషస్ పర్యటనలో ఐదు రోజుల పర్యటనకై భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విమానంలో నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు ఆమెకు ఘన స్వాగతం చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ విమానం దిగుతుండగా 19 ఫిరంగులను ప్రేల్చారు.

మారిషస్ ప్రధాని శివసాగర్ రామగులామ్ ఆయన పత్నీమణి, ఇతర మంత్రులు అధికారులు, అనధికారులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో ప్రజలు విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరా గాంధీకి స్వాగతం చెప్పారు.

ఆదిలాబాద్ జిలా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక వాయిదా

ఆదిలాబాద్, జూన్ 3

ఈ నెల 10వ తేదీనాడు జిలా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక జరపవలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కోరమ్ లేనందున సమావేశం వాయిదా వేయవలసి వచ్చింది.

జిలా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి ఇటీవల రాజ్యసభ సభ్యుడుగా ఎన్నిక కావడంతో ఖాళీ ఎన్నిక జరుపవలసి వచ్చింది. ఉపాధ్యక్షుడు శ్రీ అన్నాజీరావు ప్రస్తుతం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

సంస్కృతికి, నూతన విలువలకు మధ్య ఘర్షణ ఉండరాదు

నగరంలో కొత్తపత్రిక ఆవిష్కరణ సభలో మంత్రి గుజ్రాల్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3

భారతదేశం ఈ నాడు ఎదుర్కొంటున్న పెద్దపనులు ఆధునీకరణ అనీ, అభ్యున్నతిని అభివృద్ధిని వ్యతిరేకిస్తున్నవారు ఘోరం-భారత-సంస్కృతి అనే పిలుపులు మారుతున్నారని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఇక్కడ అన్నారు.

నగరంలో కొత్తగా ప్రారంభించిన "ఫ్రీలాన్స్" అనే ఆంగ్ల వారపత్రిక తొలి సంచికను నిన్న ఆవిష్కరిస్తూ, శ్రీ గుజ్రాల్ భారతీయ సంస్కృతిని వ్యతిరేకిస్తున్నవారివలెనీ, ఆ సంస్కృతిని కాపాడుకోవడమే అందరి అభిమతమనీ, ఐతే అది నూతన విలువలకు అనుగుణంగా ఉండాలని అన్నారు.

గోజాలారీ జీతంలో దినపత్రికలు విశేష పాముఖ్యం వహిస్తున్నవనీ, పత్రికా రంగం, అభ్యున్నతికి సంబంధించిన రంగంలో వారపత్రికలే ప్రముఖ స్థానం ఆక్రమిస్తాయని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి మహమ్మద్ యూనస్ పలీమ్ పత్రికా అధ్యక్షత వహించారు. దేశం అభివృద్ధి చెందడానికి దోహదకరమైన ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫుటించడానికి పత్రికలు కృషి చేయాలని శ్రీ పలీమ్ చెప్పారు.

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వానుదేవరావు "ఫ్రీలాన్స్" పత్రిక ఎడిటర్ శ్రీ ఆలీక్ అక్బాన్ కొత్త పత్రిక శుభాకాంక్షలు తెలుపుతూ "ఫ్రీలాన్స్" పత్రిక ఎడిటర్ శ్రీ అల్లా ఉద్దిన్ పటేల్ అతిథులకు స్వాగతం చెప్పారు.

రాజమండ్రి పేపర్ మిల్లు సిబ్బంది సమ్మె విరమణ

రాజమండ్రి, జూన్ 3 పి.టి.ఐ

ఇక్కడ 22 రోజులుగా సాగుతున్న ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు ఉద్యోగస్తుల కార్మికుల సమ్మెను నిన్న విరమించారు.

ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖామంత్రి శ్రీ జి. పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మూడు కార్మిక సంఘాల ప్రతినిధులు పేపర్ మిల్స్ మేనేజ్‌మెంటు వారు జరిపిన సంప్రదింపుల ఫలితంగా ఈ సమ్మె విరమణ జరిగింది.

పేపర్ మిల్లు ఉద్యోగస్తులు కార్మికులు, తమ జీతాల స్కేళ్ళ పెంపుదలకై ఈ సమ్మె జరిపారు.

గలంతెన ఢిల్లీ ప్రెస్ ఫొటోగ్రాఫర్ లేఖ్‌కోసం గాలింపు

న్యూఢిల్లీ జూన్ 3 (యు ఎన్ ఐ)

మే 31న వాషింగ్టన్ నుండి గల్లంతైన న్యూఢిల్లీ ప్రెస్ ఫొటోగ్రాఫర్ శ్రీ రమణీక్ లేఖ్‌తో సహా ఎనిమిదుగురు దేశీయ పత్రికా విలేకరుల గాలింపులో కొనసాగుతోంది. యునైటెడ్ ప్రెస్ ఇంటర్నేషనల్ కూడా చేరినట్లు వాయిస్ ఆఫ్ అమెరికా నిన్న ప్రకటించింది.

శ్రీ లేఖ్ కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టంలో కెమరామన్‌గా పని చేస్తున్నారు.

ఆయనను సురక్షితంగా విడుదల చేయించడానికి భారత ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నిటినీ తీసుకుంటున్నది.

వియత్నాం డెమొక్రటిక్ రిపబ్లిక్ దౌత్యవేత్తలకు భారత ప్రభుత్వం ఆందోళనను వ్యక్తం చేసినట్లు విదేశాంగ ప్రతినిధి విలేకరులకు నిన్న చెప్పారు. తాత్కాలికంగా శ్రీ లేఖ్‌ని గురించిన వివరాలేవీ ఇంకా మనకు తెలియవు.

న్యూస్ కెమరామెన్ల సంఘం ప్రతినిధి వర్గం దాని అధ్యక్షులు శ్రీ ఆర్. పి. పాండే వాయిస్ ఆఫ్ అమెరికా నిన్న విదేశాంగ శాఖ మంత్రి దినేశ్ సింగ్ గారికి లేఖ్‌ని సత్వరంగా విడుదల చేయించడానికి ప్రయత్నించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సంబంధించిన భారతీయ రాయబార కార్యాలయాలన్నింటికీ హెచ్చరికలు చేసినట్లు శ్రీ దినేశ్ సింగ్ ఈ ప్రతినిధి వర్గానికి చెప్పారు.

చంచల్‌గూడ జూనియర్ కాలేజి విద్యార్థి సంఘం

హైదరాబాద్, జూన్ 3

చంచల్‌గూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ క్రింది వారు మాతృక సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు పయ్యాడ్ సాదత్ హుస్సేన్. ఉపాధ్యక్షుడు కె. మాధవ రెడ్డి (ప్రధాన కార్యదర్శి డి. బాలగౌడ్, సంయుక్త కార్యదర్శి సయ్యద్ హాజిజుల్ హుక్ ముజిబా, సాంస్కృతిక కార్యదర్శి అలెగ్జాండర్, క్రీడా కార్యదర్శి ఎమ్. ఎ. మజీద్, క్రీడా కార్యదర్శి వి. శేఖర్.

ఆదిలాబాద్ జిలా టెపిసులు, సెనో గ్రామ సంఘం

ఆదిలాబాద్ జూన్ 3

ఆదిలాబాద్ జిలా టెపిసులు సెనో గ్రామ సంఘం వార్షికోత్సవ సమావేశం ఇటీవల జరిగింది. సమావేశంలో ఈ సంవత్సరానికి నూతన సంఘపతి, కార్యదర్శి, సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు శ్రీ కె. శంకరరావు ఉపాధ్యక్షుడు శ్రీ మధుసూదన్ కార్యదర్శి, శ్రీ జి. గంగారెడ్డి సంయుక్త కార్యదర్శులు శ్రీ జి. కేశవగిరిరావు, ఎస్. ఎస్. జోషి, కోశాధికారి శ్రీ పి. శాంతారావు.

కొండచరియ విరిగి ఐదుగురి మరణం

ఖాట్మండూ జూన్ 3 (యు ఎన్ ఐ)

వాయవ్య నేపాల్‌లో పార్టువాపటి జిల్లాలో సాతి గ్రామంపై కొండచరియ విరిగి ఐదుగురు మరణించారని తెలుస్తున్నది.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ప్రచార సాధనాల ప్రాముఖ్యం

సమాచారమంత్రి సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ జూన్ 3

దేశంలోని పల్లెటూరి తోలవారి పెద్ద ఎత్తున ప్రచారాలలోనూ, ఉపన్యాసాలలోనూ ప్రస్తావిస్తూన్న మార్పులను శీఘ్రగతిని తెచ్చేందుకు అక్కడి సామాజిక వ్యవస్థలో ఆర్థిక వ్యవస్థలో అలాగే మానవ సంబంధాలలో ప్రాణాలు ఎప్పుడైనప్పుడు అవసరమైనప్పుడు ఆకర్షణలు మానవీయంగా తీర్చేందుకు వీటుపడనట్లయితే ప్రచార సాధనాలు ప్రచార సాధనాల ప్రాధాన్యతను కేంద్ర సమాచార, సమాచార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నొక్కి వక్కాణించారు.

"మనుష్యులు" అన్న పదం ప్రతిరంగంలోనూ పరిణామం ఇక్కడి అభివృద్ధి పనులు ప్రణాళికలు ఇవన్నీ ప్రజల భాగస్వామ్యానికి సంతృప్తి పరచడానికి ఉద్దేశించినవి. ప్రభుత్వ ప్రణాళికలు ప్రజల సంఖ్య పెరుగుతూ ఉండడం వలితంగా అన్నిరకాల సేవలూ ప్రజలకు అందించడానికి ఆకాశవాణి, సమాచార శాఖ ఎక్కువగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో పంచుకోవలసిందిగా రామా, భారతి ప్రజా జీవనాన్ని, దేశ సాంఘిక సాంస్కృతిక చిత్రాలనూ చిన్న చిన్న పనులను వివిధ భాషలలో తెలియచేయడం అంగీకరించడం ముదావహమైనదని అన్నారు.

అన్నారు శ్రీ సత్యనారాయణ సిన్హా ఆహార, వ్యవసాయ సమాజాభివృద్ధి పథకాల శాఖల మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రారంభోత్సవం జరిపారు.

ఇంటర్వ్యూకు ఉపయోగపడే క్షేత్ర పంచాయతీ రాజ్ అనే పేర్లతో వెలువడుతూ ఉన్న రూపకాలు రెండిటినీ కలిపి, ఈ క్షేత్ర పేరిట ఒకే పంచాంగం వెలువరిస్తున్నారు. ప్రభుత్వ ప్రచారశాఖల విభాగం అధ్యక్షులు ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసి ఇది ఎక్కువ ప్రతిగా వెలువడుతుంది.

కొడిమియాల బస్సు స్టాండులో పందిరి నిర్మాణం

కొడిమియాల జూన్ 3

కొడిమియాల బస్ స్టాండులో షెల్టర్ లేనందున ప్రయాణీకుల ఇబ్బందుల నివారణకై గ్రామ పంచాయతీ వారు తాత్కాలికంగా ఒక పందిరిని నిర్మించినట్లు మల్యాల సమితికి చెందిన ఒక అధికారి తెలిపారు. మంచినీటి వసతుల యాలనుకూడా ఆ పందిరిలో ఏర్పాటు చేసారు. షెల్టర్ నిర్మాణానికి ఏర్పాటు చర్యలు తీసికోవాలని ప్రజలు ఆర్. టి. సి. అధికారులను కోరారు.

దొంగరవాణా చేస్తున్న 200 బసాల ధాన్యం అధికారుల స్వాధీనం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 3

మహారాష్ట్ర రాష్ట్రాంతాన్ని ఆనుకొని ఉన్న కాలంపాడు గ్రామంపై పోలీసుల సహకారంతో దాడి జరిపి నిజామాబాదు సివిల్ సప్లయ్ సివిల్ అధికారులు 200 బస్తాల ధాన్యాన్ని పట్టుకున్నారు. మహారాష్ట్ర రాష్ట్రాంతానికి దొంగరవాణా చేయటానికి సిద్ధంగా ఉన్న ఆ ధాన్యపు బస్తాలు ఎవరికి చెందినవో తెలియక పోవటంచేత వాటిని జప్తు చేశారు.

మీకు వినోదం, ఆహ్లాదం మూల్యం చెలించనక్కర్లేదు

శాశ్వతి పోషణనిగా మా 24 బ్రాంచీలలో దేనిలోనైనా ఒకదానిలో చందా

ఫోనోసన్స్ (ఇండియా) ఎలక్ట్రిక్ లిమిటెడ్

(A.A.)

1 2 లేదా 3 రూపాయలలో మాత్రమే వస్తువులను తక్షణమే పొందండి

ఈ కింద పేర్కొన్న విలువైన వస్తువులను పొందుటకు 1 2 లేదా 3 రూపాయలు పెట్టుబడి పెట్టండి.

రేడియోలు, ట్రాన్సిస్టర్ ఫోన్స్ రేడియోగ్రాములు ఉక్కు పరికరాలు సెయింట్ లెవ్ సీసాలు వస్త్రములు. సైకిల్స్, సూయింగ్ మెషీన్స్ సోఫాసెట్లు, డివాన్ కుర్చీలు మొదలైనవి.

లేదా మీరుకోరుకున్న మరి వస్తువు వెనాపరి మా స్కీములలో చేరుటకు ఆలస్యం తేది: 10.6.70

డ్రా తేది: 12-6-70

ముఖ్య ప్రకటన:

10-6-70 తేదీ వరకు కాని అంతకు ముందుగా గాని తమ సెలవరి వాయిదాలను చెలించవలసినదిగా సభ్యులను అభ్యర్థించుచున్నాము.

చెలించని సభ్యుని పేరు లక్కీ డ్రాలో చేర్చబడదు.

ఆదివారాలుకూడా ఆఫీసు తెరిచి ఉంచబడును.

సంప్రదించండి: 55401

శాంతి ఎంటర్‌ప్రైజెస్

యూనివర్సిటీరోడు, గాంధీ విగ్రహం వద్ద, నారాయణగూడ

హైదరాబాదు-29, ఎ.పి.

(Khan & Sons)

గోవా యోధుడు మాస్కర్నహస్ విడుదల ధృవీకరణ

న్యూఢిల్లీ జూన్ 3 (యు.ఎన్.ఐ)

రాజకీయ ఖైదీల విడుదలకు కృషి చేసే అంతర్జాతీయ సంస్థ భారతీయ విభాగం, పోర్చుగీసు జైలులో దీర్ఘకాలం నుండి మగ్గుతున్న గోవా స్వాతంత్ర్యయోధుడు మాస్కర్నహస్ ఈనాడ్య విడుదల అయినట్లు ధృవీకరించింది. ప్రెసిడెంట్ కార్మికశాఖ జయంతిపండుగ సందర్భంగా ఆయనను విడుదల చేశారు.

రాజకీయ ఖైదీల విడుదలకు కృషి చేసే కేంద్ర కార్యాలయం లండన్‌లో ఉన్నది. ఈ కార్యాలయం నుంచి ఢిల్లీలోని దాని శాఖకు ఈ మధ్యనే మాస్కర్నహస్ విడుదల గురించి లేఖ అందినది.

కాకినాడ మున్సిపల్ కౌన్సిలర్ కాంతమ్మ మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, జూన్ 3

మున్సిపల్ కౌన్సిలర్ (కాంగ్రెస్) కోటిపల్లి కాంతమ్మ గత నెల 29 వ తేదీన పరాన్ కోటలో మృతి చెందారు.

యాభై సంవత్సరాల వయస్సు గల శ్రీమతి కాంతమ్మ తమ భర్త మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కోటిపల్లి సత్యనారాయణతో కలిసి యాత్రలు చేస్తుండగా మరణం సంభవించింది.

కాకినాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీమతి కాంతమ్మ మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ సమావేశం వాయిదా వేశారు.

ఆకాశవాణి

శుక్రవారం 5-6-1970

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోహెర్జ్

62 50 మీ 4800 కిలోహెర్జ్

ఉ॥ 6-30 నుండి 7.45 వరకు

42.02 మీ (7140 కిలోహెర్జ్)

ఉ॥ 8-00 నుండి 9-30 వరకు

ఉ॥ 9.45 నుండి సా॥ 5-15 వరకు

42.02 మీ (7140) కిలోహెర్జ్

62.50 మీ (4800 కిలోహెర్జ్)

సా॥ 5.55 నుండి 10.35 వరకు

ఉ॥ 6-25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.00 తెలుగులో వార్తలు 7.15 గాంధీ సూర్యుడు 7.40 వ్యవసాయం 7.45 సుతిమాల 7-55 సూక్తి ముక్తావళి 8-00 హిందీలో వార్తలు 8-15 అంగములో వార్తలు 8-30 డి పరోజ: గాత్రం 9.00 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి

మ॥ 12.20 హిందీ పాఠం 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరువాత మండలి శ్రీలకార్యక్రమము 1.30 అంగములో వార్తలు 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5.55 ప్రసారి విశేషాలు 6.00 అంగములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉరులో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే 6.25 వ్యవసాయదారులకు వారా ప్రసారం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.00 తెలుగులో వార్తలు 7.1. కుటుంబ నియంత్రణపై కార్యక్రమము 7.30 చిత్రసీమ 7.45 రవమంజరి సాహిత్య కార్యక్రమము 8.15 డి. పరోజ: గాత్రం 18.45 లలిత సంగీతం 8.45 హిందీలో వార్తలు (కడప విశాఖపట్టణాలు మాత్రమే) 9.00 అంగములో వార్తలు 9.15 సమ్యోభారతి 9.30 విజయవాడ వరి10.30 అంగములో వార్తలు 10.35 వాతావరణ సూచన, జవరాణమను ప్రసారి సమాప్తి

కడప

333.3 మీ 900 కిలోహెర్జ్

సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు (శనివారములు మాత్రము)

సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.0 మీ 935 కిలోహెర్జ్

సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ 1380 కిలోహెర్జ్

ఉ॥ 6-30 వందేమాతరం, 6.40 అంగములో వార్తలు 6.45 సుస్వరం సంగీత 7-00 ఎమ్ జి రావు: పరిస్థితి వీణ 7.3 ప్రసారి సమాప్తి.

మ॥ 2-00 శాస్త్రీయసంగీత 2-10 ఉరులో వార్తలు 2 20 నిలయవిద్యార్థులు 2-30 ఎమ్ జి రావు పరిస్థితి వీణ 3 00 ప్రసారి సమాప్తి.

రా॥ 8-00 మరాటి కార్యక్రమము 8-30 సుగంధసంగీత 8-45 హిందీలో వార్తలు 9.00 చిత్రపటే సే 9-15 ఉరులో వార్తలు 9-30 ఉరులో కార్యక్రమం 10.00 ఎమ్. జి. రావు; పరిస్థితి వీణ 10 30 జనగణమన, ప్రసారి సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారి విశేషాలు 6.10 భక్తి రంజని, 6-40 అంగములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 భావం పలు 7-00 తెలుగులో వార్తలు 7.15 గాంధీసూర్యుడు 7-50 ఎస్. వి. హెచ్ కృష్ణమాచార్యులు: రేడియోలిక్ 8-00 హిందీలో వార్తలు 8.15 అంగములో వార్తలు 8-30 హైదరాబాదీ వరి 9.00 ప్రసారి సమాప్తి

మ॥ 11-45 చిత్ర తరంగిణి 12-00 ఎస్. సూర్యారావు 12-30 కార్మికుల కార్యక్రమము సోదర భావము పెంచు మన్నా బుర్రకథ 1.00 తరువాతమండలి 1.30 అంగములో వార్తలు 1 40 పసిడి పంటలు 1-50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన 2 01 ఎస్. వి. హెచ్. కృష్ణమాచార్యులు 2.30 ప్రసారి సమాప్తి

సా॥ 5-30 ఎస్. సూర్యారావు 5.55 సాయిక ప్రకటనలు 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పద్యకవితం సత్యభక్తుడు 6.25 వ్యవసాయదారులకు వారా ప్రసారం 6.30 చిత్రతరంగిణి 7.00 తెలుగులో వార్తలు 7.15 కుటుంబనియమము 7.45 రవమంజరి (హైదరాబాదు నుండి రిలే) 8.15 వాద్య బృందం 8.45 హిందీలో వార్తలు 9.00 అంగములో వార్తలు 9.15 సమ్యోభారతి (హైదరాబాద్ నుండి రిలే) 9-30 ఎస్. వి. రమణమూర్తి గాత్రం 10 30 తెలుగులో వార్తలు 10.35 జనగణమన, ప్రసారి సమాప్తి.

'నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'



ఇనుము, క్యాల్షియమ్ మరియు అయోడిన్ తత్వములను కూడా అతను పొందును. విశాలికి, అతడికి ముఖ్యమైన ఖనిజములు మరియు 11 ఆవశ్యకమైన విటమిన్లను పొందును. ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబ్లెట్‌లో వుంటాయి!

విమ్‌గ్రాన్‌లో మంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి ఆవశ్యకమైన అన్ని విటమిన్లు, ఖనిజములు వున్నాయి. ఉదాహరణకు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములు వుండుట వలన, అతనికి చక్కటి చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్లు మరియు ఎముకలు వున్నాయి.

ఇప్పుడు గుండ్రని ఆకారపు

ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును

ఖరీదు 13 పైసలు మాత్రమే

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు

squibb® SARABHAI CHEMICALS

Shilpi VIM 11/70 Tel

మా బై-ప్రొడక్ట్ అమ్మకం

ఈ క్రింద పేర్కొన్న మా బై-ప్రొడక్ట్ అమ్మకమునకు గిలవు.

